★ షేర్షా సమాధి ఎక్కడ ఉంది? జ: 1
1) ససారామ్ 2) సుసా 3) ఇరాన్ 4) ఇరాక్

★ చౌత్, సర్దేశ్‌ముఖ్ పన్నులను వసూలు చేసిన చక్రవర్తి ఎవరు? జ: 3
1) షేర్షా 2) అక్బర్ 3) శివాజీ 4) ఔరంగజేబు

★ సిక్కు మత స్థాపకుడు ఎవరు? జ: 3
1) అర్జున్‌సింగ్ 2) బహదూర్‌సింగ్ 3) గురునానక్ 4) గురు గోవింద్ సింగ్

# అక్బర్‌ను ఎదిరించిన పాలకురాలు..?

**1.** కురళ్ రచయిత ఎవరు?
1) అప్పార్ 2) తిరువళ్లువార్
3) సంబంధార్ 4) అగస్త్య

**2.** 'అవనిసింహ' ఎవరు?
1) మహేంద్రవర్మ 2) నరసింహవర్మ
3) నందివర్మ 4) సింహవిష్ణు

**3.** పంచ సిద్ధాంతిక గ్రంథ రచయిత ఎవరు?
1) ఆర్యభట్ట 2) వరాహమిహిరుడు
3) బ్రహ్మగుప్తుడు 4) శుశ్రుతుడు

**4.** హర్షుడిని సకలోత్తరాపథేశ్వరుడిగా వర్ణించింది?
1) ఐహోళే శాసనం 2) హర్షచరితే
3) బన్స్‌ఖేరా శాసనం
4) మధుబన్ శాసనం

**5.** గుప్తుల శాసనాలను సేకరించి ఇంగ్లిష్‌లోకి అనువదించిన కార్పస్ ఇన్‌స్క్రిప్షన్స్ ఆఫ్ ఇండికమ్ రచయిత?
1) ఆర్.జి.భండార్కర్ 2) డి.సి. సర్కార్
3) ఫ్లీట్ 4) రొమిల్లా థాపర్

**6.** సోమనాథ్ దేవాలయంపై మహమద్ గజనీ ఏ సంవత్సరంలో దాడి చేశాడు?
1) క్రీ.శ. 1026 2) క్రీ.శ. 1024
3) క్రీ.శ. 1025 4) క్రీ.శ. 1027

**7.** ఎల్లోరాలో కైలాస గుహాలయాన్ని నిర్మించింది?
1) గోవిందుడు 2) మొదటి కృష్ణుడు
3) ధ్రువుడు 4) అమోఘవర్షుడు

**8.** చిత్రకారుడు, సంగీత విద్వాంసుడు, కవి అయిన పల్లవ చక్రవర్తి ఎవరు?
1) మొదటి నరసింహవర్మ
2) మొదటి మహేంద్రవర్మ
3) సింహవిష్ణువు 4) రెండో మహేంద్రవర్మ

**9.** దిల్వార జైన ఆలయాలు ఏ రాష్ట్రంలో ఉన్నాయి?
1) రాజస్థాన్ 2) హరియాణా
3) పంజాబ్ 4) తమిళనాడు

**10.** శాతవాహనుల తొలి రాజధాని?
1) ధాన్యకటకం 2) ప్రశపురం
3) ప్రతిష్ఠానపురం 4) స్థానేశ్వరం

**11.** చోళ సామ్రాజ్య స్థాపకుడు?
1) రాజేంద్రుడు 2) కులోత్తుంగుడు
3) మొదటి రాజరాజు 4) విజయాళయ

**12.** వాగ్భటుడు రాసిన అష్టాంగ సంగ్రహం ఏ శాస్త్రానికి చెందింది?
1) భూగోళం 2) జ్యోతిష్యం
3) గణితశాస్త్రం 4) వైద్యం

**13.** బృహదీశ్వరాలయం ఎక్కడ ఉంది?
1) మధుర 2) కంచి 3) తంజావూరు 4) ఎల్లోరా

**14.** కన్నడ భాషలో 'కవి రాజమార్గం' అనే గ్రంథాన్ని రాసిన రాష్ట్రకూట రాజు?
1) ధ్రువుడు 2) కీర్తివర్మన్
3) అమోఘవర్షుడు 4) దంతిదుర్గుడు

**15.** శ్రీకృష్ణదేవరాయలు ఏ వంశానికి చెందినవాడు?
1) అరవీటి 2) సంగమ
3) సాళువ 4) తుళువ

**16.** షేర్షా ఏ వంశస్థుడు?
1) ఖానిస 2) సయ్యద్ 3) మొగల్ 4) సూర్

**17.** అక్బర్ ఆస్థాన సంగీత విద్వాంసుడు ఎవరు?
1) తాన్‌సేన్ 2) బీర్బల్
3) అబుల్ ఫజల్ 4) అమీర్ ఖుస్రూ

**18.** బహమనీ రాజ్య స్థాపన జరిగిన సంవత్సరం?
1) క్రీ.శ. 1565 2) క్రీ.శ. 1347
3) క్రీ.శ. 1568 4) క్రీ.శ. 1336

**19.** సింధుపై అరబ్బుల దాడికి నాయకత్వం వహించింది ఎవరు?
1) ఘోరీ 2) మహ్మద్ బిన్ ఖాసిం
3) కాసిం రజ్వీ 4) ఖాన్

**20.** అక్బర్‌ను ఎదిరించి పోరాడిన చాంద్ బీబీ ఏ నగర పాలకురాలు?
1) బీజాపూర్ 2) బీదర్
3) బీరార్ 4) అహ్మద్‌నగర్

**21.** బహమనీ రాజులకు, విజయనగర ప్రభువులకు మధ్య తరచూ యుద్ధాలు జరగడానికి కారణమైన ప్రాంతం?
1) రాయచూర్ దో ఆబ్
2) కృష్ణా- పెన్నా దో ఆబ్
3) తీరాంధ్ర
4) కృష్ణా - గోదావరి దో ఆబ్

**22.** ఏకశిలా నిర్మాణాలకు ఉదాహరణ?
1) సాంచి స్తూపం 2) అమరావతి స్తూపం
3) మహాబలిపురం 4) దేవాలయాలు

**23.** భూ సర్వే నిర్వహించి, రైతులకు భూ హక్కు పట్టాలను ఇచ్చే పద్ధతిని ప్రవేశపెట్టిన చక్రవర్తి?
1) అల్లాఉద్దీన్ ఖిల్జీ 2) జహంగీర్
3) అక్బర్ 4) షేర్షా

**24.** ఢిల్లీ సుల్తాన్‌లు తమ రాజ్యాన్ని ఏ విధంగా విభజించారు?
1) జాగీర్లు 2) ముక్తి 3) ఇక్తాలు 4) సుభాలు

**25.** ఖుర్రమ్ అనే బిరుదు పొందిన మొగల్ చక్రవర్తి ఎవరు?
1) షాజహాన్ 2) ఔరంగజేబు
3) హుమయూన్ 4) జహంగీర్

**26.** ఎవరి పరిపాలనలో అష్ట ప్రధానులు ఉండేవారు?
1) శివాజీ 2) రాజరాజ చోళుడు
3) కృష్ణదేవరాయలు 4) రెండో చంద్రగుప్తుడు

**27.** బలి అనేది...?
1) పన్ను 2) లిపి 3) నృత్యం 4) సభ

**28.** బుద్ధుడి జీవితంలో మహాభినిష్క్రమణం అంటే...?
1) బుద్ధుడికి జ్ఞానోదయం కలగడం
2) బుద్ధుడి గృహత్యాగం
3) బుద్ధుడి జననం
4) బుద్ధుడి తొలి బోధన

**29.** శ్రీకృష్ణదేవరాయల ఆస్థానాన్ని సందర్శించిన పోర్చుగీసు వర్తకుడు?
1) న్యూనిజ్ 2) డొమింగ్ పేయిజ్
3) మార్కోపోలో 4) నికోలోకాంటె

**30.** గజనీ మహ్మద్ ఆస్థానంలో ఉన్న విద్వాంసుడు?
1) ఇత్సింగ్ 2) అమీర్ ఖుస్రూ
3) అల్ బెరూని 4) మైజుద్దీన్

**31.** సట్లెజ్ నుంచి ఘగ్గర్ వరకు కాల్వను తవ్వించింది ఎవరు?
1) బాల్బన్ 2) అల్లాఉద్దీన్ ఖిల్జీ
3) ఫిరోజ్ షా తుగ్లక్ 4) జలాలుద్దీన్ ఖిల్జీ

**32.** విశిష్టాద్వైతాన్ని ప్రబోధించింది?
1) రామానుజాచార్యుడు 2) శంకరాచార్యుడు
3) మధ్వాచార్యుడు 4) నింబార్కుడు

**33.** తైమూర్ భారతదేశంపై ఏ సంవత్సరంలో దండెత్తాడు?
1) క్రీ.శ. 1336 2) క్రీ.శ. 1398
3) క్రీ.శ. 1347 4) క్రీ.శ. 1389

**34.** జాగిర్దారీ వ్యవస్థను రద్దు చేసిన ఢిల్లీ సుల్తాన్ ఎవరు?
1) ఫిరోజ్ షా తుగ్లక్ 2) అల్లాఉద్దీన్ ఖిల్జీ
3) మహ్మద్ బిన్ తుగ్లక్ 4) జలాలుద్దీన్

**35.** రాజస్థాన్‌లో భక్తి ఉద్యమాన్ని ప్రచారం చేసింది?
1) వల్లభాచార్యుడు 2) మీరాబాయి
3) చైతన్యుడు 4) నామదేవ్

**36.** ఢిల్లీ సుల్తాన్‌ల కాలంలో షరియత్ అంటే...?
1) పన్ను 2) న్యాయం 3) శిక్ష 4) రాజ్యం

**37.** మొదటిసారిగా అడవులను నరికించి వ్యవసాయ భూములుగా మార్చిన ఢిల్లీ సుల్తాన్ ఎవరు?
1) మహ్మద్ బిన్ తుగ్లక్ 2) బాల్బన్
3) అల్లాఉద్దీన్ ఖిల్జీ 4) కుతుబుద్దీన్ ఐబక్

**38.** భారతదేశానికి వచ్చిన మొదటి మహ్మదీయులు ఎవరు?
1) తురుష్కులు 2) అరబ్బులు
3) ఢిల్లీ సుల్తాన్‌లు 4) మొగలులు

**39.** రుద్రమదేవి కాలంలో కాకతీయ రాజ్యాన్ని సందర్శించిన వెనిస్ వర్తకుడు?
1) డొమింగ్ పేయిజ్ 2) మార్కోపోలో
3) అబ్దుల్ రజాక్ 4) నికోలోకాంటె

**40.** 'నృత్త రత్నావళి' అనే నాట్యశాస్త్ర గ్రంథ రచయిత ఎవరు?
1) తిక్కన 2) పాల్కురికి సోమనాథుడు
3) జాయప సేనాని 4) రుద్రుడు

**41.** సంగమ వంశంలో ప్రసిద్ధి చెందిన చక్రవర్తి?
1) హరిహర రాయలు 2) బుక్కరాయలు
3) మొదటి దేవరాయలు 4) రెండో దేవరాయలు

**42.** ఆముక్తమాల్యద కావ్య రచయిత ఎవరు?
1) రెండో దేవరాయలు 2) శ్రీకృష్ణదేవరాయలు
3) బుక్కరాయలు 4) హరిహర రాయలు

**43.** మహ్మద్ గవాన్ ఎవరి ప్రధానమంత్రి?
1) మూడో మహ్మద్ షా 2) ఫిరోజ్ షా
3) హసన్ షా 4) నాలుగో మహ్మద్ షా

**44.** మొదటి పానిపట్టు యుద్ధం ఏ సంవత్సరంలో జరిగింది?
1) క్రీ.శ. 1206 2) క్రీ.శ. 1556
3) క్రీ.శ. 1526 4) క్రీ.శ. 1761

**45.** సిక్కుల మత గురువైన గురు అర్జున్‌సింగ్‌ను చంపించిన మొగలు చక్రవర్తి ఎవరు?
1) షాజహాన్ 2) ఔరంగజేబు
3) జహంగీర్ 4) బాబర్

**46.** మున్సబ్‌దారీ పద్ధతిని ప్రవేశపెట్టిన మొగలు చక్రవర్తి ఎవరు?
1) బాబర్ 2) ఔరంగజేబు
3) అక్బర్ 4) షాజహాన్

**47.** దీన్ - ఇ - ఇలాహి మతాన్ని స్థాపించింది ఎవరు?
1) షాజహాన్ 2) ఔరంగజేబు
3) బాబర్ 4) అక్బర్

**జవాబులు**

| | | | | |
|---|---|---|---|---|
| 1-2 | 10-3 | 20-4 | 30-3 | 40-3 |
| 2-4 | 11-4 | 21-1 | 31-3 | 41-4 |
| 3-2 | 12-4 | 22-3 | 32-1 | 42-2 |
| 4-1 | 13-3 | 23-4 | 33-2 | 43-1 |
| 5-3 | 14-3 | 24-3 | 34-2 | 44-3 |
| 6-1 | 15-4 | 25-1 | 35-2 | 45-3 |
| 7-2 | 16-4 | 26-1 | 36-2 | 46-3 |
| 8-2 | 17-1 | 27-1 | 37-2 | 47-4. |
| 9-1 | 18-2 | 28-2 | 38-2 | |
| | 19-2 | 29-2 | 39-2 | |

appscgroup.blogspot.com